# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01  సంచిక : 84  గుంటూరు, గురువారం 04-12-2025  పేజిలు : 4  వెల. 2/-







## దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తా..
## సీఎం చంద్రబాబు భరోసా



**అమరావతి, డిసెంబర్ 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశంలో ఎక్కడా కూడా పింఛన్లకు రూ.6 వేలు ఇచ్చే ప్రభుత్వం లేదని.. ఒక్క ఏపీలో మాత్రమే ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.6వేలకు పెంచామ ని గుర్తుచేశారు. 63లక్షల 50వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. దివ్యాంగులపై తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ ఇదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు కాబట్టే... అనేక రంగాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(బుధవారం) తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సభలో సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పలువురు దివ్యాంగులను సన్మానించారు. అనంతరం ప్రసంగించారు సీఎం చంద్రబాబు. ఆదర్శ వంతు లను అభినందించాలి..

2లో

# విద్యుత్ విప్లవం

## చంద్రబాబు హామీలతో రాష్ట్రం రైతులకు గుడ్ న్యూస్!

**అమరావతి, డిసెంబర్ 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు మరోసారి విద్యుత్ ఛార్జీల పెంపు గురించి స్పష్టమైన ప్రకటన చేశారు. ఏ రకంగా కూడా ఛార్జీలు పెంచే ప్రణాళిక లేదని, ప్రస్తుత ధరలకే కొనసాగుతామని హామీ ఇచ్చారు. ఇది రాష్ట్ర ప్రజలలో, ముఖ్యంగా రైతులలో భారీ సంతోషాన్ని కలిగించింది. బదులుగా, విద్యుత్ సరఫరాను మ రింత నాణ్యతతో, నిర్వహణ సమస్యలు లేకుండా అందిస్తున్నామని చెప్పారు. ఈ చర్యలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుం దని, ప్రజలు ఆశ్వాసం పొందారని అన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రభుత్వం ప్రజల వైపు మొగ్గ చూపుతున్నాయనే అంచనా. కృష్ణా, గోదావరి నదుల అనుసంధాన ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ రెండు మహానదుల నీటిని అనుసంధానం చేసి, పెన్నా ప్రాజెక్ట్ వరకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రాష్ట్రంలోని జలసమృద్ధి మరింత పెరిగి, వ్యవసా యం, పారిశ్రామిక అవసరా లు సుల భంగా తీర్చబడతాయని అంచనా. ఇది రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి కి ముఖ్య దశ అవుతుందని, రైతులు మరింత ఉత్సాహంగా పంట లు పండించ గలరని చెప్పారు. ప్రభుత్వం ఈ పనుల కు అవసరమైన నిధు లు, సాంకేతిక సహాయాన్ని ఏర్పాటు చేస్తోందని మరియు త్వరలో భూమి



పుర్వక కొట్టడి ప్రారంభమ వుతుందని హామీ ఇచ్చారు. ఇలాంటి పెద్ద ప్రాజెక్టులు రాష్ట్రాన్ని జలవనరుల సమృద్ధి రాజ్యంగా మారుస్తాయనే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల సేవలను మరింత సౌకర్యవంతంగా చేయడానికి వాట్సాప్ సేవలను ప్రారంభించామని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇప్పుడు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, మొబైల్ నుంచే అన్ని సమాచారం, సేవలు పొందవచ్చని చెప్పారు. ఈ డిజిటల్ చొరవ ప్రజల సమయాన్ని, శ్రమను ఆదా చేస్తుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి ఎంతో ప్రయోజనం అవుతుందని అన్నారు. వాట్సాప్ ద్వారా విద్యుత్ బిల్లులు, సమస్యల పరిశోధన, ఇతర సేవలు సులభంగా అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ సేవలు ఇప్పటికే ప్రజల నుంచి మంచి స్పందన పొందుతున్నాయని, మరిన్ని డిజిటల్ చొరవలు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఇది ఆధునిక పరిపాలనకు మరో ఉదాహరణ అని పేర్కొన్నారు.

తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో జరిగిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమం అద్భుత విజయం సాధించిందని ముఖ్యమంత్రి చెప్పారు. సూపర్ సిక్స్ పథకం మరింత హిట్ అయ్యి, రైతులు దాని ప్రయోజనాలను పూర్తిగా అనుభవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది రైతులు పాల్గొని, ప్రభుత్వ చొరవల గురించి చర్చించారని అన్నారు. సూపర్ సిక్స్ ద్వారా రైతులకు అందుతున్న సబ్సిడీలు, సాంకేతిక సహాయం వారి ఆదాయాన్ని పెంచుతున్నాయని, పంటల రక్షణకు మరింత బలం వస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హైలైట్ చేశారు. ఈ విజయం ప్రభుత్వ విధానాల సత్ఫలితాలను సూచిస్తోందని, రైతులు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని ముగించారు.

## ఏపీలో దడ పుట్టిస్తున్న కీటకం..




**అమరావతి, డిసెంబర్ 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలో కొత్త రకం స్క్రబ్ టైఫస్ వ్యాధి సంచలనం సృష్టిస్తోంది. స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఇద్దరు మృతి చెందగా, మరొకరి చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే.. చిత్తూరు, కాకినాడ, విశాఖ, విజయనగరం జిల్లాల్లో కేసులు బయట పడ్డాయి. విశాఖలో రెండు నెలల్లో 43 పాజిటివ్ కేసులు రికార్డ్ అయ్యాయి. దీనికి సంబంధించి విశాఖ కేజీహెచ్ వైరాలజీ ల్యాబ్‌లో ప్రైమరీ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలోనే పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కలకలం రేపింది. పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం రుద్రవరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జ్యోతి జ్వరం, ఒళ్లునొప్పులతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మరణించింది. రాజుపా లెంకు చెందిన వృద్ధురాలు నాగమ్మ కూడా జ్వరంతో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మృతి చెందిం ది.ఇప్పుడు రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన సాలమ్మ అనే మరో వృద్ధురాలు కూడా స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడం టెన్షన్ పెడుతోంది.

2లో

## మద్రాస్ నా జన్మభూమి,
## తెలంగాణ నా కర్మభూమి,
## ఆంధ్రప్రదేశ్ నా ఆత్మభూమి :



2లో

## పవన్ కళ్యాణ్..
## రెచ్చగొట్టొద్దు..




ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిష్టి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం కొనసాగుతోంది. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల ను వక్రీకరించవద్దంటూ జనసే న పార్టీ వివరణ ఇచ్చినప్పటికీ.. ఈ ఈ వివాదం కొనసాగుతోంది. ఈ క్రమం లోనే ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఈ వివాదంపై స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కోనసీమ కొబ్బరికి తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడటం బాధాకర మని షర్మిల అన్నారు. ఇలాంటి మాట లు ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చ గొట్టడమేనని విమర్శించారు. పవన్ కళ్యాణ్ బాధ్యతారాహిత్యానికి ఇది నిదర్శనమన్న షర్మిల.. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య మళ్ళీ ప్రాంతీయ విద్వేషాలను నింపొద్దని సూచించారు. శంకరగుప్తం డ్రెయిన్ కు ఇరువైపులా గట్లు, డ్రెడ్జింగ్ నిర్మాణాలకు పట్టింపు లేకపోతే, సముద్రం నుంచి పైకొస్తున్న ఉప్పు నీళ్లతో లక్షల సంఖ్యలో చెట్లు కూలిపోతే, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని ప్రభుత్వ వైఫల్యాన్ని దిష్టి మీద రుద్దడం సరికాదని వైఎస్ షర్మిల పవన్

2లో

## అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలన్న పవన్

**అమరావతి, డిసెంబర్ 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు



చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై
## టీటీడీ బోర్డు సభ్యుడి ఆగ్రహం



సీఎం రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారాని టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లా, జీసస్ గురించి విమర్శించే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం హిందూ దేవుళ్లను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కి లేదన్నారు. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవాల పట్ల చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, తక్షణమే హిందువులకు క్షమాపణ చెప్పాలని భాను ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

## అమరావతి అభివృద్ధికి మరో అడుగు..

**గుంటూరు జిల్లా, డిసెంబర్ 03 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతి అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. భూముల విలువ పెరగాలంటే పరిశ్రమలు, విమానాశ్రయం వంటివి రావాలని.. అందుకే రెండో విడత భూసమీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని గుర్తుచేశారు. అమరావతిలో రెండో



విడత భూ సమీకరణపై గుంటూరు కలెక్టరేట్‌లో మంత్రి నారాయణ ఇవాళ(బుధవారం) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమా

2లో

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తా..

# సీఎం చంద్రబాబు భరోసా

'ఏడాదికి రూ.6వేల కోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ పొడిగిస్తున్నాం. ఎన్ని అడ్డంకులు ఉన్నా వైకల్యం అడ్డుకాదని ఇక్కడ ఉన్న కొంతమంది నిరూపించారు. అలాంటి ఆదర్శవంతులను అభినందించాలి. ఆశీర్వదించాలి. దృష్టి లోపం ఉన్నా కరుణా కుమారి పట్టుదలతో రాణించి అవార్డు సాధించారు. అంతర్జాతీయ ప్రపంచ కప్ క్రికెట్‌లో 42 పరుగులు సాధించి భారత్‌కు కప్ అందించారు. ఆమె ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివి ఈ స్థాయికి చేరిందంటే నేను గర్విస్తున్నా. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలి. అజయ్ కుమార్ రెడ్డి అర్జున అవార్డు సాధించడం గొప్ప విషయం. కర్ణాటక తరపున ఆడిన దీపిక మన రాష్ట్రంలో పుట్టారు. కంటి చూపు పోయినా అధైర్య పడకుండా క్రికెట్‌లో, వంద మీటర్ల పరుగులో రాణించారు.నేడు మెగాడీఎస్సీ ద్వారా 2వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం సదుపాయం కల్పిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

డిజేబుల్ స్పోర్ట్స్ ఏర్పాటు..'విశాఖపట్నంలో నేషనల్ సెంటర్ పర్ డిజేబుల్ స్పోర్ట్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. కరుణ కుమారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున రూ. 5లక్షలు, మరో రూ. 5 లక్షలు, అంధుల క్రికెట్ అసియేషన్ ఒక లక్షతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.15లక్షలు, ఇళ్లు కట్టిస్తున్నాం. అజయ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షలు, ఎసీఏ తరపున లక్ష ఇస్తున్నాం. దీపికకు రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇంద్రధనస్సు రంగుల్లా మీ జీవితాలు బాగుండాలని, ఏడు వరాలు ఇస్తున్నాం. దివ్యాంగులు అందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో గెలుస్తారు.. ఓటమి చెందితే.. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రాధాన్యత ఇస్తాం.ప్రజాసేవకు దివ్యాంగులు అన్ని విధాలా సమర్థులని చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఇచ్చేలా దివ్యాంగులకు కూడా రూ.19 కోట్లు కేటాయించి రుణాలు ఇస్తాం. క్రీడల్లో రాణించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. టిడ్కో ఇళ్లు ఎక్కడ ఇచ్చినా.. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. వినికిడి లోపం ఉన్న వారికి ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. రెసిడెన్షియల్ విద్యార్థులు ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అమరావతిలో స్వేచ్ఛగా తిరిగేలా ఏర్పాట్లు..'అమరావతితో సహా అన్ని జిల్లాల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం ఒక భవనం ఏర్పాటు చేస్తాం. విభిన్న ప్రతిభావంతుల భవన్‌లో మీరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. ప్రజా రాజధాని అమరావతిలో స్వేచ్ఛగా తిరిగేలా ఏర్పాట్లు చేస్తాం. మీకు అండగా, తోడుగా నేను ఉంటా.. మిమ్మలను ముందుకు నడిపిస్తా. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లండి.. మిమ్మలను ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎంత బిజీగా ఉన్నా మీతో మమేకం అయ్యి, మీకు ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమానికి వచ్చాను. 2019 నుంచ 2024 మధ్య ఎప్పుడైనా ఇలాంటి కార్యక్రమాలు చూశారా.. దివ్యాంగులకు సభ పెట్టారా అని అడుగుతున్నా. ఒక్క రూపాయి అయినా మీకు సాయం చేశారా ఆలోచన చేయండి. దివ్యాంగులపై కక్ష కట్టి దాడులు చేశారు తప్ప.. మిమ్మలను ఆదుకోలేదు. నేను మీకు అండగా ఉంటాను.. తప్పకుండా మీకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూతను ఇస్తుంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# ఏపీలో దడ పుట్టిస్తున్న కీటకం..

అయితే.. పల్నాడు జిల్లాలో కొద్దిరోజుల క్రితం ప్రాణాలు కోల్పోయిన జ్యోతి, నాగమ్మ శాంపిల్స్‌ను టెస్టుల కోసం ముంబై పంపగా.. స్క్రబ్ టైఫస్‌తో మృతి చెందినట్లు తేలడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక.. స్క్రబ్ టైఫస్ బారినపడి విజయనగరంలోనూ మూడు రోజుల క్రితం ఓ మహిళ ప్రాణాలు కోల్పోయారు. నల్లిని పోలిన ఓ కీటకం కుట్టడంతో ఈ వ్యాధి సోకుతుందని వైద్యులు తెలిపారు. శరీరంపై ఒకచోట దద్దులు రావడంతోపాటు.. నల్లటి మచ్చ ఏర్పడితే స్క్రబ్ టైఫస్ లక్షణంగా గుర్తించాలన్నారు. ఈ వ్యాధికి సంబంధించి మొదట్లో తీవ్ర జ్వరం, వాంతులు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, పొడిదగ్గు లక్షణాలు కనిపిస్తాయని విశాఖ %ఖ+ఎ% సూపరింటెండెంట్ వాణి తెలిపారు. మరోవైపు.. ఎలుకలు సంచరించే ప్రాంతాలు, పొలాలు, పొదలు, గడ్డివాములు ఉండే చోట్ల స్క్రబ్ టైఫస్ వ్యాధి ఆనవాళ్లుంటాయి. ఇళ్లల్లో పాత మంచాలు, పరుపులు, దిండ్లలోకి చొరబడే ప్రమాదం ఉంది. మొత్తంగా.. చిత్తూరు, కాకినాడ, విశాఖ, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో వరుసగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు నమోదు అవుతుండడం ఏపీని టెన్షన్ పెడుతోంది.

## పవన్ కళ్యాణ్.. రెచ్చగొట్టొద్దు.. వైఎస్ షర్మిల

కళ్యాణ్‌కు సూచించారు. మూడ నమ్మ కాలను అడ్డంపెట్టుకుని ప్రజలను కించపరచడం ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్‌కు సబబు కాదన్నారు. కోనసీమ కొబ్బరిచెట్టుపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఉప్పునీటి ముప్పును తప్పించాలని.. కొబ్బరి రైతుల కష్టాలకు తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. రూ.3500 కోట్లు వెంటనే కేటాయించి పనులు మొదలు పెట్టాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

శంకరగుప్తం డ్రెయిన్ కు ఇరువైపులా గట్లు, డ్రెడ్జింగ్ నిర్మాణాలకు పట్టింపు లేకపోతే, సముద్రం నుంచి పైకొస్తున్న ఉప్పు నీళ్లతో లక్షల సంఖ్యలో చెట్లు కూలిపోతే, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని ప్రభుత్వ వైఫల్యాన్ని దిష్టి మీద రుద్దడం సరికాదని వైఎస్ షర్మిల పవన్ కళ్యాణ్‌కు సూచించారు. మూడ నమ్మకాలను అడ్డంపెట్టుకుని ప్రజలను కించపరచడం ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్‌కు సబబు కాదన్నారు. కోనసీమ కొబ్బరిచెట్టుపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఉప్పునీటి ముప్పును తప్పించాలని.. కొబ్బరి రైతుల కష్టాలకు తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. రూ.3500 కోట్లు వెంటనే కేటాయించి పనులు మొదలు పెట్టాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని సీపీఐ నేత నారాయణ డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం పదవికి అనర్హుడని నారాయణ అన్నారు. వెంటనే పవన్ కళ్యాణ్‌ను మంత్రి వర్గం నుంచి తొలగించాలని నారాయణ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాలలోని ప్రజల మధ్య చిచ్చు పెట్టేవిలా ఉన్నాయని నారాయణ మండిపడ్డారు. తెలుగు ప్రజల ఐక్యతకు భంగం కలిగించేలా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపించారు. సాంకేతికంగా విడిపోయినా కూడా.. తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసే ఉన్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ అప్పట్లో చేగువేరా ఆదర్శం అన్నారని, ఇప్పుడు సావర్కర్‌ను భుజాన వేసుకున్నారని నారాయణ మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలకు తగడని, వెంటనే ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించాలని నారాయణ డిమాండ్ చేశారు.

## మద్రాస్ నా జన్మభూమి, తెలంగాణ నా కర్మభూమి, ఆంధ్రప్రదేశ్ నా ఆత్మభూమి :

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2%ఐ, 3ఐ% రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ చెన్నై లో ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్ లో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి మాట్లాడుతూ.. అందరికీ ధన్యవాదాలు. నేను ఇక్కడ పుట్టడం వల్ల చెన్నై నా ఇల్లులా అనిపిస్తుంది. మద్రాస్ నా జన్మభూమి, తెలంగాణ నా కర్మభూమి, ఆంధ్ర నా ఆత్మభూమి. ఈ చిత్రాన్ని వివిధ దేశాలలో 130 రోజుల్లోనే అద్భుతంగా చిత్రీకరించాం. దేవుని దయ లేకుండా ఇది సాధ్యం కాదు. ధర్మం కోసం జీవించాలి సత్యం కోసం పోరాడాలి, అన్యాయం ముందు తలవంచకూడదు అని మన సనాతన హైందవ ధర్మం చెప్పింది. ఈ సినిమాలో సనాతన ధర్మం పరాక్రమం చూస్తారు. భవిష్యత్ తరాలు ఈ సినిమా ద్వారా సనాతన ధర్మం గురించి నేర్చుకుంటారు. ఇది ప్రేక్షకులకు శాంతిని తెస్తుంది. ఈ సినిమా ఒక ఎన్సైక్లోపీడియా. మా నాన్న గారు నా గురువు, దైవం ఆయన పురాణాలు, సామాజిక, ఫాంటసీ వంటి విభిన్నమైన చిత్రాలను చేశారు. నేను ఆయన బాటలోనే నడుస్తున్నాను.

కరోనాలో అందరూ భయపడుతున్న సమయంలో మొట్టమొదటి భారతీయ చిత్రంగా ఆ సమయంలో అఖండ చిత్రాన్ని విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఆ తర్వాత మిగతా సినిమాలన్నీ రిలీజ్ అయ్యాయి. బోయపాటి, మాది హిట్ కాంబినేషన్. సింహ లెజెండ్ అఖండ సినిమాలన్నీ విజయవంతమయ్యాయి. ఈ సినిమా కూడా ఘన విజయాన్ని సాధిస్తుంది. ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తవడం, ఇప్పటికీ హీరోగా కొనసాగుతుండటం నా తల్లితండ్రులు, అభిమానులు ఆశీస్సులని భావిస్తున్నాను. అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ వరుసగా హిట్లు కొట్టాం. 'అఖండ 2' ఆ జాబితాలో చేరుతుంది. డిసెంబర్ 5 ఈ సినిమా రిలీజ్ అవుతుంది. ఇది అందరూ తప్పకుండా చూడాల్సిన సినిమా.

# అమరావతి అభివృద్ధికి మరో అడుగు..

వేశానికి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా, పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మాట్లాడారు మంత్రి నారాయణ. రెండో విడత భూ సమీకరణపై ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. రాజధానిలో స్మార్ట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తుండటంతో భూముల విలువ పెరుగుతుందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. భూ సమీకరణపై ఎమ్మెల్యేలు శ్రావణ్, ప్రవీణ్ రైతులతో మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. భూ సమీకరణ కోసం రైతులు గ్రామసభల్లో సమ్మతి తెలిపారని పేర్కొన్నారు మంత్రి నారాయణ. రెండోవిడత భూసేకరణ కోసం గ్రామాల్లో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ తర్వాత రెండో విడత భూ సేకరణ ప్రారంభమవుతోందని తెలిపారు. భూ సమీకరణలో అనుభవం ఉన్న అధికారులను నియమించాలని కలెక్టర్లను ఆదేశించామని అన్నారు. జరీబు భూములు, గ్రామ కంఠాల సమస్యలపై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించారని చెప్పుకొచ్చారు. కొంతమందికి వాస్తు ప్రకారం ప్లాట్స్ రాలేదనే ఆరోపణలు ఉన్నాయని.. రైతుల అపోహలు తొలగించటం కోసమే త్రిసభ్య కమిటీ పనిచేస్తోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఎంఈఓ తాడిశెట్టి ఆధ్వర్యంలో ఘనంగా వికలాంగ దినోత్సవం





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పెదకూరపాడు మండలం విద్యాశాఖ భవిత కేంద్రమునందు మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం ఐ ఆర్ పి టీచర్స్ ఘనంగా నిర్వహించడం జరిగినది మానసిక శారీరిక బలహీనతల వలన వికలాంగులు అయినవారికి మానవతా దృక్పథంతో వారి పట్ల స్నేహపూర్వకంగా మేలగాలని ఎంఈఓ కోరారు .నిజమైన వికలాంగులు అవయవాలు అన్నీ ఉండి ఎవరికి ఉపయోగం లేని వారు అని తెలియజేశారు. వికలాంగ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణం లో బోధించడం, ఫిజియోథెరపీ, హెూం బేసిక్ ఎడ్యుకేషన్, ప్రభుత్వ నుండి వచ్చే వివిధ రకాల అలవెన్సెస్ మరియు వినికిడి, కళ్ళద్దాలు వీల్ చైర్స్ మొదలగునవి ప్రభుత్వం ద్వారా అందించటం జరుగుతుందని ఎంఈఓ చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదకూరపాడు ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ , స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్ ఏ ఉపాధ్యాయులు చిలకా సుబ్బారావు, శ్రీమతి కాదు.సుశిత ప్రియ, ఉపాధ్యాయులు శ్రీమతి. లక్ష్మిప్రసన్న, శ్రీమతి. ఏ. లక్ష్మి త్రివేణి, షేక్ రహీం పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో కన్నతో కలిసి పాల్గొన్న కొమ్మలపాటి





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి రూరల్ మండలం భృగుబండ గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తో కలిసి పాల్గొన్నారు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# దివ్యాంగులు కుంగిపోకుండా ఆత్మ ధైర్యంతో ఎదగాలి



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానం. పుట్టుకతో దివ్యాంగులైనప్పటికీ తనకున్న లోపాన్ని అధిగమించి వ్యాపార రంగంలో నాలుగున్నర దశాబ్దాలుగా రానిస్తున్న ఫణిదరపు హనుమంతురావు పలువురు ఆదర్శంగా తీసుకోవాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన సన్మాన కార్యక్రమం ఆయన మాట్లాడారు. వ్యాపార రంగంలో పోటీ ఉన్నప్పటికీ తనకున్న లోపంతో కుంగిపోకుండా ఆత్మ ధైర్యంతో ఇతరులతో సమానంగా వ్యాపారం చేసి అంచలెంచలుగా ఎదిగారని ఆయన కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం కూడా దివ్యాంగుల సంక్షేమ సంఘం – 2016 చట్టం ద్వారా వీరి అభివృద్ధికి పాటుపడుతోందని చెప్పారు. ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని కేంద్ర,రాష్ట్ర సంక్షేమ, వివిధ పథకాలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వన్, పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చందోలు సత్యనారాయణ లు దివ్యాంగులకు తమ వంతుగా అండగా ఉంటారని చెప్పారు. అనంతరం హనుమంతురావును పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కొరబండి రాబర్ట్, షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీ సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి కలెక్టర్






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో రైతన్న- మీకోసం కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి పాల్గొన్న గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . కూటమి ప్రభుత్వంలో రైతులకు అధిక లబ్ది చేకూరుతుందని, ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత-సుఖీభవ పధకం కింద సంవత్సరానికి 20వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని తద్వారా అధిక దిగుబడి, ఆదాయం చేకూరుతుందని అన్నారు.అనంతరం ప్రకృతి వ్యవసాయ విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఫజుల్లాబాద్ కబడ్డీ పోటీ విజేతలకు కంబాల బహుమతులు ప్రదానం...

### 50 వేలు నగదు, ట్రోఫీలు మెడల్స్ అందజేత





**గోకవరం డిశంబర్ 03 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం ఫజుల్లాబాద్ గ్రామంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత నెల 26వ తేదీన ప్రారంభమైన కబడ్డీ టోర్నమెంట్ పోటీలు మంగళవారం రాత్రి ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాల శ్రీనివాసరావు హాజరయ్యారు. హెూరా హెూరీగా జరిగిన ఫైనల్ పోటీలను తిలకించారు. ఫైనల్లో తాళ్ళరేవు మండలం రామన్నపాలెం టీం మొదట స్థానంలో నిలబడగా, ఠాగూర్ పాలెం టీం రెండోవ స్థానం, గాదరాడ టీం మూడోవ స్థానం, పెంటపల్లి టీం నాలుగోవ స్థానంలో విజేతలుగా గెలుపొందాయి. ఫైనల్లో గెలుపొందిన విజేతలకు కంబాల శ్రీనివాసరావు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేతకు 20 వేలు, రెండొవ బహుమతి 15 వేలు, మూడోవ విజేతకు 10, వేలు, నాలుగో విజేతకు 5, వేలు రూపాయలు చొప్పున 50,000 రూపాయలు నగదు పంపిణీ చేసి, టోపీలు, మెడల్స్ అందజేశారు. అలాగే నలుగురు క్రికెట్ అంపైర్లు ఒకొక్కరికి 2,500 చొప్పున పది వేలు రూపాయలు అందజేశారు. బెస్ట్ రైడర్ కు మూడు వేలు, బెస్ట్ డిపెండర్ కు రెండు వేలు రూపాయలు నగదు అందజేశారు. బెస్ట్ ఆల్ రౌండర్, బెస్ట్ పెర్ఫార్మెన్స్ కు ట్రోఫీలు అందజేశారు. అలాగే కబడ్డీ కోర్టులో ముగ్గులు వేసిన ఇద్దరి యువతకు ఒక్కొక్కరికి 1,000 చొప్పున రెండు వేలు రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులకు యువతకు, తాను ఏప్పుడు అండదండగా ఉంటానని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన యువతకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణికంఠ, కర్రి మణికంఠ, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, మందపాటి సతీష్, కమిటీ సభ్యులు ఈత శివాజీ, ప్రగాఢ వీరబాబు, ఉల్లింగాల వీరబాబు, గుర్రం శివ, తాకారపు దివ్యశ్వర్ రావు, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

## భూసమీకరణ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ శాఖ మంత్రివర్యులు నారాయణ అధ్యక్షతన జరిగిన రాజధాని అమరావతి రెండవ విడత భూ సమీకరణ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ సభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గం శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ , పల్నాడు కలెక్టర్ కృత్తికా శుక్లా , గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

### రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు మరోసారి వైసీపీ ఎంపీలు గురుమూర్తి, మేడా రఘునాథ రెడ్డి వినతి

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవడిసెంబర్ 03,2025** తిరుపతి జిల్లాలో రైల్వే సేవల అభివృద్ధికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌తో వైసీపీ లోక్‌సభ ఎంపీ మద్దిల గురుమూర్తి, రాజ్యసభ ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ మెంబర్ మేడా రఘునాథ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అభ్యర్ధనలు చేశారు. తిరుపతి ప్రాంత రైల్వే వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయనకి వివరించారు.

ముఖ్యంగా కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న బాలాజీ రైల్వే డివిజన్‌ను తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. దేశంలోనే తిరుపతి అత్యంత రద్దీ ఉన్న పుణ్యక్షేత్రం అని రైల్వే మంత్రికి వివరించారు. కాగా ప్రస్తుతానికి రైల్వే లైన్లు పలు డివిజన్లలో విభజించబడడంతో పరిపాలనా సమస్యలు, పనుల అనుమతుల కోసం జాప్యం, వెరసి సేవల నాణ్యతలో లోపాలు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి రైల్వే స్టేషన్ కూడా రూ.300 కోట్లతో అప్‌గ్రేడేషన్ చేస్తుండడంతో బాలాజీ డివిజన్ ఏర్పాటు అవసరాన్ని మరింత బలపరుస్తుందని ఆయనకి స్పష్టం చేశారు. బాలాజీ డివిజన్ ఏర్పాటు అంశంపై ఎంపీ గురుమూర్తి గతంలో రెండు దఫాలు పార్లమెంటులో ప్రస్తావించిన విషయం విదితమే. అలాగే, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని అత్యవసరంగా ఆమోదించాలని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. వెస్ట్ రైల్వే స్టేషన్‌లో దక్షిణం వైపు దారి మూసివేతతో ఎమ్మార్ పల్లి, పద్మావతి నగర్, ఎస్వీ నగర్, ఉల్లిపట్టెడ ప్రాంతాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, వారు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి అత్యంత కీలకమని మంత్రికి వివరించారు. అలాగే నగరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ మంత్రి రోజా విజ్ఞప్తి మేరకు పుత్తూరు యార్డ్ కిమీ 111/800%-%900



స్థానిక ధర్మరాజుల గుడి ఎదురుగా రైల్వే ట్రాక్ సమస్యను అధిగమించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ర్యాంపు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.

అదేవిధంగా, ప్రజల డిమాండ్ మేరకు వెందోడు, నాయుడుపేట రైల్వే స్టేషన్లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని ఎంపీలు ఆయనని కోరారు. నవజీవన్ ఎక్స్‌ప్రెస్, భగత్ కి కోఠి, ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లకు నాయుడుపేటలో స్టాపేజీ ఇవ్వడం, అలాగే కృష్ణా ఎక్స్‌ప్రెస్, తిరుపతి%-%పూరీ ఎక్స్‌ప్రెస్, తిరుమల ఎక్స్‌ప్రెస్ తోపాటుగా తిరుపతి, గూడూరు ప్యాసింజరు రైళ్లను పునరుద్ధరణ చేయాలని వారు అభ్యర్థించారు. తిరుపతి పరిసర ప్రాంతాల అభివృద్ధికి అత్యవసరమైన ఈ అంశాలను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీలు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరారు.

## బాల సదన్ చిన్నారుల మధ్య ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం






**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి::: కె రాఘవడిసెంబర్ 03,2025** స్థానిక వెంకటగిరి రాణి పేట సమీపంలో ఉన్న బాలసదన్ చిన్నారిఅనాధ ఆడపిల్లల మధ్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దివ్యాంగ సేవాసమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జడపల్లి మురళిగౌడ్ పాల్గొని దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుండాలని దివ్యాంగులకు సానుభూతి కాదు స్వావలంబన వైపు అడుగు వేయాలని ప్రభుత్వం దివ్యాంగులకు అనేక స్వయం ఉపాధి పథకాలను కల్పించాలని అప్పుడే దివ్యాంగులకు నూతన జీవితం ప్రసాదించినట్లు అవుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఇటీవల కాలంలో దివ్యాంగులపై జరుగుతున్న దాడులను హింసలను కఠినమైన చట్టాలతో అణిచివేయాలని ప్రభుత్వానికి సూచించారు. తదనంతరం చిన్నారులకు విద్యాసామగ్రి అయిన పెన్,ఎరేజర్, షార్నర్ పెన్సిల్,వాటర్ బాటిల్స్, బిస్కెట్స్,పండ్లను బాలసదన్ చిన్నారులకు అందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు బొర్రా శ్రీనివాసులు, తిరుపతి జిల్లా నాయకులు సుధాకర్,సుచెంద్ర వెంకటగిరి దివ్యాంగుల సేవాసమితి సభ్యులు రమేష్,మాధవ్,రజిని, సుబ్బయ్య,వెంకటముని, వెంకటరమణమ్మ, మురళి బాలసదన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## స్క్రబ్ టైఫస్ బారిన పడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి



డిఎంహెచ్ఓ డాక్టర్ రవిగారితో మాట్లాడిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ముప్పాళ్ళ మండలంలోని రుద్రవరం, రాజుపాలెం మండలం లోని కొత్తూరు ఆర్ఆర్ సెంటర్లలో స్క్రబ్ టైఫస్ ఉనికి ఉన్న నేపథ్యంలో ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన పెంపొందించడమే కాకుండా రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు జిల్లా వైద్యాధికారిని కోరారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com